తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు అడ్వర్టైజ్మెంట్స్ మరియు వార్తల కోసం

సంప్రదించండి: 9100900931



TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 197 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | ఆదివారం 22 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-


## కువైట్‌ను చూస్తుంటే..

## 'మినీ ఇండియా'లా ఉంది



**ఢిల్లీ/శాసనసభ:** పశ్చిమాసియా దేశమైన కువైట్‌లో ఇంత మంది భారతీయులను చూడటం చాలాఆనందంగా ఉందని,ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు.రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు.

మిగతా »»4లో

## ఆరు గ్యారంటీలు అమలుచేయకపోవడానికి

# కారణం వీళ్లే..

## సీఎం కీలక వ్యాఖ్యలు



- తెలంగాణ అప్పు 7 లక్షల 22 వేల కోట్లు..
- వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వడ్డీ
- కేసీఆర్ తరవాత వచ్చిన హరీష్ దొంగ లెక్కలు రాశారు.
- కొడంగల్ 3 లక్షల ఎకరాల్లో 1300 ఎకరాలు తీసుకుని పరిశ్రమలు పెడదాం అనుకున్నా

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడానికి కారణం..బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. తెలంగాణ అప్పు 7 లక్షల 22 వేల కోట్లు.. వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వడ్డీ అని అన్నారు. వడ్డీ తగ్గించండి అని అడుక్కుంటాం.. వేరే దేశాల్లో ఐతే ఉరి తీసేవాళ్ళని ఆరోపించారు. ఢిల్లీకి నేను వెళ్తుంది.. ఆర్థిక శాఖ న్యాయ నిపుణుల కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు.. హాస్టల్‌లకు మీరేం చేశారని బీఆర్ఎస్ ను సీఎం ప్రశ్నించారు. హాస్టల్ కట్టలేదు.. అమ్మాయిలకు టాయ్లెట్ కట్టలేదన్నారు. నాలుగు గంటల నుండి క్యూ కట్టాల్సిన పరిస్థితి.. పదేళ్లు బాత్‌రూం కూడా కట్టనందుకు క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే ఆయన సభకు రావడం లేదు.. వస్తే కడిగేద్దాం అని ఏడాది నుండి చూస్తున్నానని అన్నారు.

మిగతా »»4లో

## పుష్ప-2 సినిమాతో ఆఖరు...

## అవన్నీ ఆపేస్తున్నాం



- కిమ్స్ ఆసుపత్రికి వెళ్లిన మంత్రి కోమటిరెడ్డి
- చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ కు పరామర్శ
- అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి
- ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని వెల్లడి

4

## అప్పు మీద చర్చించడానికి ఇప్పటికీ నేను రెడీ

- గత ప్రభుత్వం రూ.6.40 లక్షల కోట్లు అప్పు చేసిందన్న రేవంత్ రెడ్డి
- సీఎం గోబెల్స్ ను మించిపోయారన్న హరీశ్ రావు
- తాము చేసిన అప్పు రూ.4.17 లక్షల కోట్లే అని స్పష్టీకరణ



**శాసనసభ/ హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో రూ. 6.40 లక్షల కోట్ల అప్పులు చేశారని ఇవాళ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించడం తెలిసిందే. అప్పులు చేసి కూడా ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని... కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసిందని అంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే మేం అప్పులు చేయాల్సి వస్తోందని బీఆర్ఎస్ పై ధ్వజమెత్తారు.ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి గోబెల్స్ ను మించిపోయాడని అన్నారు.

మిగతా »»4లో

### రైతు భరోసాకు షరతులు పెడతామని

## ఎన్నికల ముందు

## ఎందుకు చెప్పలేదు



4

**శాసనసభ / హైదరాబాద్ :** రైతు భరోసాకు షరతులు పెడతామని ఎన్నికల ముందు ఎందుకు చెప్పలేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ..భారాస ప్రభుత్వం తీసుకొచ్చిన రైతుబంధు దేశానికే ఆదర్శమైందన్నారు."సీఎం రేవంత్‌రెడ్డికి చరిత్ర తెలియదు, వర్తమానం తెలియదు. తెలంగాణ ఎప్పుడైనా మిగులు బడ్జెట్ రాష్ట్రమే.

## ఏటీఎఫ్‌పై కుదరని సయోధ్య..

## బ్యాంకు జరిమానాలపై నో జీఎస్టీ



4

**ఢిల్లీ/శాసనసభ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ఎలాంటి కీలకనిర్ణయాలు తీసుకోకుండానే ముగిసింది. బీమాపై జీఎస్టీ మినహాయింపు సహా పలు అంశాలు వాయిదా పడ్డాయి.టర్బైన్ ఫ్యూయల్‌ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదని నిర్మలా సీతారామన్ చెప్పారు.

## తొక్కిసలాట జరిగిందని చెబితే,

## మన సినిమా హిట్టయినట్టే అన్నాడట...

## అల్లు అర్జున్ పై అక్బరుద్దీన్ ఫైర్

- అసెంబ్లీలో అక్బరుద్దీన్ ప్రసంగం
- అల్లు అర్జున్ పేరెత్తకుండా తీవ్ర విమర్శలు
- తాము కూడా బహిరంగ సభలకు వెళుతుంటామని వెల్లడి



**శాసనసభ / హైదరాబాద్ :** ఇవాళ తెలంగాణ అసెంబ్లీలో ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ పై పరోక్షంగా ధ్వజమెత్తారు. పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట జరిగిందని ఆ హీరోకు పక్కనున్న వాళ్లు చెప్పారని, అలాగైతే మన సినిమా హిట్టయినట్టేనని ఆ హీరో అన్నట్టు తనకు తెలిసిందని వెల్లడించారు. "నాకున్న సమాచారం మేరకు... ఆ హీరో థియేటర్ కు వచ్చి సినిమా చూస్తుంటే...

మిగతా »»4లో

## అదొక యాక్సిడెంట్...

## నేను మాట్లాడుతున్నది

## ఏ వ్యక్తిని ఉద్దేశించి కాదు



**శాసనసభ/ హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ తదితరులు చేసిన తీవ్ర ఆరోపణల పట్ల టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తీవ్ర మనస్తాపంతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆ రోజున జరిగింది అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని వెల్లడించారు. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందడం తనను కలచివేసిందని, ఆమె కుటుంబానికి, ముఖ్యంగా ఆమె భర్తకు సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

మిగతా »»4లో

## అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పై

## మంత్రి శ్రీధర్ బాబు స్పందన



- సంధ్య థియేటర్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి
- అల్లు అర్జున్ రోడ్ షో చేశారా లేదా అనేది వీడియో చూస్తే తెలుస్తుందన్న శ్రీధర్ బాబు

**శాసనసభ/ హైదరాబాద్ :** సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హీరో అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే. అనుమతులు ఉన్నందునే తాను థియేటర్ వద్దకు వెళ్లానని, తొక్కిసలాట గురించి థియేటర్ లోపల పోలీసులు ఎవరూ తనతో మాట్లాడలేదని అల్లు అర్జున్ స్పష్టం చేశారు. అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పై తాజాగా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు.పోలీసులు పర్మిషన్ ఇచ్చారా, లేదా? సంధ్య థియేటర్ వద్ద కారులోంచి లేచి అభిమానులకు అభివాదం చేయడం... తదితర విషయాల్లో వాస్తవాలు ఏంటనేది అల్లు అర్జున్ కు కూడా తెలుసని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ రోడ్ షోలో పాల్గొన్నారా, లేదా అనేది వీడియోలు చూస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు.సినీ ప్రముఖులు అల్లు అర్జున్ ను మాత్రమే కాకుండా, బాధిత కుటుంబాన్ని కూడా పరామర్శించాలనేది ముఖ్యమంత్రి ఉద్దేశమని శ్రీధర్ బాబు వివరించారు.

### అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా

## కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం



**ఢిల్లీ / శాసనసభ :** అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధమైంది. ఈ మేరకు దశలవారీగా ఆందోళనలు, నిరసనలు చేపట్టాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పిలుపునిచ్చారు.దీనికి సంబంధించిన సర్క్యులర్‌ను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం విడుదల చేశారు. అంబేద్కర్‌ను అవమానించినందుకు అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసనలు తెలపాలని అందులో పిలుపునిచ్చారు. ఈ నెల 22, 23 తేదీల్లో అమిత్ షా తీరును మీడియా సమావేశాల ద్వారా ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. 24న అన్ని జిల్లాల్లో అంబేద్కర్ సమ్మాన్ మార్చ్‌లు నిర్వహించాలని సూచించారు. ప్రతి జిల్లాలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలన్నారు. చివరి దశలో రాష్ట్రపతికి మెమోరాండం అందిస్తామని తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 21 :** అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని మంచాల మండలం జాపాల ప్రైమరీ, ఉన్నత పాఠశాలలో యోగా ఇన్స్ట్రక్టర్ సింగారం భాస్కర్ ఆధ్వర్యంలో గాడ్ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సుమారు 50 మంది విద్యార్థులకు ధ్యానం చేయించబడింది.నిజ జీవితంలో ధ్యానం ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగపడుతుందని,చెప్పారు.ఈ కార్యక్రమంలో మంజులా రెడ్డి మాట్లాడుతూ ధ్యానం చేయడం అనేది మంచి అలవాటని విద్యార్థులు నిత్యం ధ్యాన సాధన చేయడం వల్ల జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధకులు సింగారం భాస్కర్, డాక్టర్ మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత
### - వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 21 :** ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన టి జి ఎస్ ఆర్ టి సి ప్రైవేట్ బస్సు జాపాల్ 43 సర్వీస్ నెంబర్ గల బస్సును ఇంతకుముందు ఉన్న పాత సమయాలలో యధావిధిగా నడపాలని జాపాల గ్రామ ప్రజల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని మంచాల మండలం మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్ ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నర్సప్పకు అందజేశారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ త్వరలోనే పాత సమయాలలోని ప్రజా అవసరాలకు అనుగుణంగా 43 సర్వీస్ నెంబర్ గల ఆర్టీసీ బస్సును నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాపాల మాజీ ఉపసర్పంచ్ నర్ల శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### ఫిర్యాదులు,దరఖాస్తులు వెంటనే పరిష్కరించారు
### ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి

**యాచారం శాసన సభ న్యూస్ (డిసెంబర్ 21) :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఇబ్రహీంపట్నం డివిజన్ కు సంబంధించిన ప్రజావాణి కార్యక్రమం ఇబ్రహీంపట్నం, యాచారం, ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆర్డీవో అనంత రెడ్డి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల యొక్క వినతులు, ఫిర్యాదులు, అర్జీలు, దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమయం ఉదయం 10 -30 నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ విభాగం సంబంధించిన వినతులే కాకుండా ఇతర శాఖలకు సంబంధించిన వినతులు కూడా స్వీకరించబడునని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ విభానికి చెందిన అధికారులులే కాకుండా ఇతర శాఖ అధికారులు కూడా పాల్గొంటారని చెప్పారు. కావున ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోగల వివిధ మండలాల గ్రామాల ప్రజలు ఇట్టి అవకాశం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## హైటెక్ సిటీ నోవాటెల్ హెూటల్లో లయన్ ఇంటర్నేషనల్ కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 21 :** హైదరాబాద్ హైటెక్ సిటీ లోని నోవాటల్ హెూటల్ లో 52వ, ఇసేమ్ లయన్ ఇంటర్నేషనల్ కార్యక్రమం ఎం డి 320 ఆద్వర్యం లో జరిగింది.ఈ కార్యక్రమంలో లెబనాన్ దేశపు పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ నబిల్ తో డిస్ట్రిక్ట్ 320 సి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వెంకట్ నారాయణ రెడ్డి, 2వ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కళ్లెం కృష్ణా రెడ్డి, డిస్ట్రిక్ట్ కాబినెట్ సెక్రటరీ లయన్ గుంటుక శేఖర్ రెడ్డి,లయన్ కె.వి రమేష్ రాజు (డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ ఇమేజ్ బిల్డింగ్) ఇతర లయన్ సభ్యులు పాల్గొన్నారు.ఇసేమ్ సందర్భంగా 25లక్షలరూపాయలు సర్వీస్ ఆక్టివిటీ చేయడం జరిగింది.1000 మంది అనాథ పిల్లలకు కిట్స్ అందచేయడం జరిగింది.

## నీలం రాజు కుటుంబానికి అండగా ఉంటాం
### కుర్మిద్ద బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది శేకర్
### మృతుని కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ బాసట



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 21 ) :** అనారోగ్యంతో మృతి చెందిన నీలం రాజు కుటుంబాన్నికి అండగా ఉంటామని బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది శేకర్ అన్నారు. యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన నీలం రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ నాయకులు ఆ కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలనే మానవతా దృక్పథంతో బీఆర్ఎస్ నాయకుల సహకారంతో ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు.ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్, నందివనపర్తి మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డిల సహకారంతో ఆ కుటుంబానికి క్వింటాల్ బియ్యం, రూ.15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది శేకర్ మాట్లాడుతూ... నీలం రాజు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కడు పేదరికంలో పుట్టిన నీలం రాజు కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబ సభ్యులకు బాసటగా నిలుస్తుందని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలను బీఆర్ఎస్ తరపున ఆదుకుంటామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. నీలం రాజు కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. అనంతరం రాజు కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్, నందివనపర్తి మాజీ వార్డు సభ్యులు మేకం శంకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంది జంగయ్య, నీలం రవి, సురిగి రాజేష్ గౌడ్, శ్రీకాంత్, వెంకటేష్, ప్రవీణ్, నీలం శ్రీను, గొట్టే నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను
# వెంటనే భర్తరఫ్ చేయాలి
### - ఇబ్రహీంపట్నం నియోజవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరే సికిందర్ రెడ్డి.





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 21 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయభాను చిబ్ అరెస్టుకు నిరసనగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాళ్ల బాల శివుడు గౌడ్ ,రాష్ట్ర కార్యదర్శి పాలడుగు నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షులు చిగురింత దయాసాగర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొరిగే హరికిషన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లు బొడిగే సాయి కృష్ణ గౌడ్, చేతల్ల సతీష్, సాయి ప్రణీత్,మున్సిపాలిటీ అధ్యక్షులు మహమ్మద్ అబ్రహర్, యాచారం మండల అధ్యక్షులు పాశం జయప్రకాష్,మంచాల మండలం ఉపాధ్యక్షులు సింగారం సుమన్,అచ్చన ప్రకాష్,సుధీర్ కుమార్, బురాన్, ప్రకాష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అయాన్, కళ్యాణ్, కాంగ్రెస్ ఎన్ ఎస్ వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్ట్ పార్టీ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి
### - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కావలి నర్సింహ్మ.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 21 :** భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాల గోడపత్రిక ను ఇబ్రహీంపట్నం లో శనివారం నాడు విడుదల చేశారు.ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కావలి నరసింహ్మ నియోజకవర్గ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ సిపిఐ 1926 డిసెంబర్ 26 న ఆవిర్భవించి అనేక పోరాటాలు చేసిందాన్నారు.భారత స్వాతంత్రోద్యమం లో పాల్గొని ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసిందని అన్నారు.దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగనిపోరాటం చేసిందని అన్నారు. స్వాతంత్ర్య అనంతరం దేశం లో విచ్చిన్నకర శక్తులు దేశాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తే వారి ప్రయత్నాలని తిప్పి కొట్టి దేశ స్వాతంత్రం కోసం ఉద్యమించామని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో భూమి భుక్తి విముక్తి నినాదంతో గెరిల్ల దలాన్ని నడిపి 4000 మంది ని ప్రాణ త్యాగం చేసిన పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో సిపిఐ ఎక్కడా రాజిపడకుండా రాష్ట్ర ఏర్పాటు కచ్చితంగా జరగాలని రాజి లేని పోరాటం చేసిందని అన్నారు. వచ్చిన తెలంగాణ లో ప్రజల సమస్య ల పరిష్కారనికై సిపిఐ నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు చేస్తుందని అన్నారు.ఈ తరుణంలోనే సిపిఐ శత జయంతి ఉత్సవాలని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉత్సవాలని జయప్రదం చేయాలని ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోచమోని నీలమ్మ, సిపిఐ నాయకులు మొలుగు నరసింహ్మ, శివరాల లక్ష్మయ్య, బాలయ్య, రామకృష్ణ, బండ నరసింహ్మ, సీతయ్య, కట్టెల మారయ్య, జంగిలి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ కి క్షమాపణలు చెప్పాలి



**చండూర్ డిసెంబర్ 21 (శాసనసభ న్యూస్) :** గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ డిమాండ్ చేశారు. భారతరత్న రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద బిజెపి హెూంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూన్న గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ అధ్యక్షులు మొహమ్మద్ అబ్బాస్ వెంటనే హెూంమంత్రి అమిత్ షా ని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నిండు సభలో మహనీయుని కించపరిచి మాట్లాడడం సరికాదు అన్నారు. హెూంమంత్రి అమీషా తమ మాటలని వెంటనే వెనక్కి తీసుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి క్షమాపణ చెప్పాలని గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ డిమాండ్ చేయడం జరిగింది.

## ఘనంగా నిర్వహించిన శ్రీనివాస్ రామానుజన్ 137వ జయంతి వేడుకలు





**చండూర్ డిసెంబర్ 21 (శాసనసభ న్యూస్) :** చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని శనివారం రోజు కృష్ణవేణి టాలెంట్ పాఠశాల లో శ్రీనివాస్ రామానుజన్ 137వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. కె. మహబూబ్ అలీ మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ 1887 డిసెంబర్ 22 వ తేదీ తమిళనాడులోని ఉత్తర ఆర్కాట్ జిల్లా ఈరోడ్ లో నిరుపేద కుటుంబంలో జన్మించారు. రామానుజన్ పన్నెండెళ్ల వయస్సులోనే గణితంలో అసాధారణ బాలునిగా గుర్తింపు పొందారు. రామానుజన్ ఆయిలర్ సూత్రాలు, త్రికోణమితికి చెందిన అనేక సమస్యలను సులువుగా సాధించి చూపేవారని, గణితం మీద శ్రద్ధ వహించేవారని విద్యార్థులకు సూచనలు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెన్స్ జి. చంద్రశేఖర్, ఇన్చార్జి స్వప్న,అకౌంటెంట్ సరిత,వైస్ ప్రిన్సిపాల్ మిల్కీ రాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చాకలిశేరి పల్లి,తక్కల్లపల్లి అంగన్వాడీల్లో అన్నప్రాసన





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 21 :** చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం, తక్కల్లపల్లి అంగన్వాడీలో వీర్ బాల్ దివస్ కార్యక్రమంలో భాగంగా డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇదే విధంగా వారం రోజులు అంగన్వాడిలో పోటీలు కొనసాగుతాయన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ షమీమ్ బేగం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసే బాలామృతం, గుడ్లు పంపిణీ, పోషక లోపం కలిగిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, వారి ఎత్తు, బరువు లో మార్పు వచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. నెల నెల వారి ప్రగతిని పోషణ అప్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా యాదమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## చింతపల్లి మండల కేంద్రంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
### - కేక్ కట్ చేసి వృద్ధులకు బియ్యం, పండ్లు,బ్రెడ్,బిస్కెట్లు పంపిణీ.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 21 :** మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వైయస్సార్ అభిమాన నాయకులు పానుగంటి రాము ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆదర్శ అనాథ వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. భోగరాజు మధుసూదన్ వృద్ధులకు తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల రామకృష్ణ, చాట్ల కిషన్ వైఎస్ఆర్ అభిమానూలు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలోనే అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 21 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే అద్భుతమైన విజయాలను సొంతం చేసుకున్నదని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తూ ఎన్నో రికార్డులను తిరగరాసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుండమోని జయమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి అన్నారు. శనివారం రోజున మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ కేసీఆర్ నియంతృత్వ పాలనను బద్దలుకొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే చరిత్రాత్మక పనులు చేపట్టిందని అన్నారు.ప్రతిరోజూ 18 గంటల పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కష్టపడడం వల్లే తెలంగాణకు మంచి రోజులు వస్తున్నాయన్నారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అని నిరూపిస్తున్నారు. 2 లక్షల వరకు ఉన్న రుణాలను ఇప్పటికే మాఫీ చేశారు. అదేవిధంగా ఏడాదికాలంలోనే దాదాపు 50వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఏడాదిలోనే దాదాపు రూ. 21వేల కోట్ల రుణమాఫీ, 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ.రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్లిన బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిని కల్పించింది ఉద్యోగులు ఎప్పుడు జీతాలు పడుతాయా అని రోజులు కొద్దీ ఎదురుచూసేది ఇపుడు ప్రతి నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందుతున్నాయి. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు ఇప్పటివరకు మిత్తి కింద రూ. 60 వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించింది.మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం రూ. 500కు గ్యాస్ సిలిండర్ అందిం చడంతోపాటు 200 యూనిట్లలోపు పేదలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నది. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తికి పది లక్షల రూపాయల విలువైన ఉచిత వైద్యం అందజేస్తుంది. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ పెంచని హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు 40శాతం పెంచి రికార్డు సృష్టించింది.ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కలను ప్రజా పాలన నెరవేర్చనుంది. రాష్ట్రంలో ఉన్న కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తున్నది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రుణాలు అందిస్తున్నది. సమగ్ర కుల సర్వేను ప్రభుత్వం చేపట్టింది. దీంతో అన్ని కులాలకు తగిన న్యాయం జరగనుంది. దళిత,గిరిజన,ఓబీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రపంచస్థాయి సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ కొత్త క్యాంపస్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు.కాంగ్రెస్ పాలనలో కట్టిన నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులు ఎంత వరద వచ్చినా తట్టుకొని నిటారుగా నిలబడి నేటికీ రైతులకు సాగు నీటిని అందిస్తున్నాయి. కానీ, లక్షల కోట్లు ఖర్చు చేసి అపర మేధావి కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం కుప్పకూలింది. కాళేశ్వరం నుంచి చుక్కనీరు రాకున్నా తెలంగాణలో 66 లక్షల పైచిలుకు ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. భారతదేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో రికార్డు స్థాయిలో వరిధాన్యం పండించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 'వరి వేస్తే ఉరి' అని చెప్పింది. కాంగ్రెస్ సర్కారు వరిని ప్రోత్సహించి రూ. 500 బోనస్ అందజేస్తున్నది. రైతులకు హరిత విప్లవం తెచ్చిందే కాంగ్రెస్. సాగునీరు, ఉచిత విద్యుత్, రాయితీతో ఎరువులు, పంటలకు మద్దతు ధర, ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడం దాకా కాంగ్రెస్ పార్టీయే అమల్లోకి తెచ్చింది. భూసంస్కరణలు చేస్తామని ప్రగల్బాలు పలుకుతో తెచ్చిన ధరణి సామాన్య రైతుల పాలిట శాపమైంది ఎంతో మంది రైతుల భూములను రికార్డులలో తొలగించగా రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఎన్ని దరఖాస్తులు పెట్టుకున్నా తిరిగివాటిని చేర్చలేదు వీటన్నిటిని సరిదిద్దడానికి భూభారతి ని తీసుకొచ్చి అన్ని సమస్యలు పరిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారు.గత బీఆర్ఎస్ పాలకులు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికాలంలో విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చింది. రెండు దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయులకు సర్కారు పదోన్నతులు కల్పించింది 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసింది సర్కారు. ఏటా రెండు సార్లు టెట్ నిర్వహిస్తున్నది. పేద పిల్లలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 65 ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఐటీసీ)లుగా మార్చారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించారు. యువత ఆధునిక నైపుణ్యాలు నేర్చుకొని ప్రపంచంలోని ఏ దేశంలోనైనా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేలా ఈ స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలను తీర్చిదిద్దనున్నారు.ఏడాదిలోనే ఆరోగ్య శాఖలో 14వేల ఉద్యోగాలను భర్తీ చేశారు. కొత్తగా 213 కొత్త అంబులెన్స్లను సీఎం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చింది. 6,956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీచేసింది. 16 నర్సింగ్ కాలేజీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. 28 పారా మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ప్రారంభించింది. వైద్య రంగాన్ని సర్కారు ఆధునీకరించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బృందం విదేశాల్లో పర్యటించి తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా దిగ్గజ కంపెనీల పారిశ్రామికవేత్తలతో అనేక ఒప్పందాలు చేసుకున్నారు. ఇందుకుగాను దాదాపు 35వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఒప్పందాలు పూర్తి చేసుకున్నారు. వీటి వల్ల దాదాపు 30వేల నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి.హైదరాబాద్ నగర అభివృద్ధి కొరకు వంతెనలు, కారిడార్ల అభివృద్ధి, నాలాల విస్తరణ, రీ మోడలింగ్ వంటి పనులతో పాటు గ్రేటర్లోని ప్రధాన కూడళ్లు, రహదారులపై సుందరీకరణ పనులు చేపడుతున్నారు. హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసి చెరువులు, కుంటలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం నడుం బిగించింది. మూసీ నదిని అంతర్జాతీయంగా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ముందుకు సాగుతున్నారని అన్నారు.అనంతరం నూతనంగా నియామకం అయిన మార్కెట్ కమిటీ డైరెక్టర్లను సన్మానించారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు, నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, ఎడమ నరేందర్ రెడ్డి, గుండమోని మల్లేష్, బద్దుల బాలరాజు, పాత్లోత్ శ్రీనివాస్ నాయక్, పల్లాటి జయానందం, పెర్క మూర్తి గోరె వీరేష్ గౌడ్, కావలి బుగ్గరాములు, గజ్జి ఐలయ్య, సపావట్ శ్రీధర్, కొమురయ్య, సంపత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఏర్పుల సంజీవ, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, లింగం గౌడ్, కిషన్ నాయక్,బూరుగు ఐలయ్య, రావుల భాషయ్య, రావుల శ్రీనివాస్, చేతల్ల సతీష్, భరత్ రెడ్డి, మంతని శివ, పాండాల శ్రీనివాస్, తవిటి యాదగిరి, జనార్ధన్ నాయక్, మోహన్ కుమార్, సింగారం సుమన్, శేఖర్ రెడ్డి, తిరుమలేష్,పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న డి ఎస్ పి జిల్లా అధ్యక్షులు పొట్టిపాక శ్రీనివాస్





**చండూర్ డిసెంబర్ 21 (శాసనసభ న్యూస్) :** నల్లగొండ జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణలో రాష్ట్రంలో ఉన్న 90% బీసీ, ఎస్సీ, ఎస్టీల ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అందించాలని రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, జిల్లా అధ్యక్షులు పొట్టిపాక శ్రీనివాస్, అంబేద్కర్ చౌరస్తా నుండి క్లాక్ టవర్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరి మహాత్మ జ్యోతిరావు పూలే కి పూలమాల సమర్పించి ఆమరణ నిరాహార దీక్షను చేపట్టడం జరిగింది. ఆమరణ నిరాహార దీక్షను బీసీ సంఘాల నాయకులు, మహేశ్వరా చారి సతీష్ గౌడ్, నాగరాజు యాదవ్, కోడేరెక్కల, వెంకటయ్య, పెద్ది విజయ్ కుమార్ మద్దతు తెలుపుతూ వీర తిలకం దిద్ది ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను లక్ష్యంగా చేసుకుని

## డ్రగ్స్ సరఫరా.. భారీగా డ్రగ్స్ స్వాధీనం



**శాసనసభ / హైదరాబాద్:** న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను లక్ష్యంగా చేసుకుని నైజీరియన్ల నుంచి నార్కోటిక్స్ డ్రగ్స్‌ను నగరానికి తరలిస్తున్న ముఠాను ఎస్ఓటి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.వారి వద్ద నుంచి దాదాపు కోటి పదిహేను లక్షల విలువైన ఎండిఎంఎ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్‌లో నిన్న రాత్రి డ్రగ్స్ అమ్ముతున్న ఇద్దరు పెడ్లర్లను ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 1కోటి 15 లక్షల విలువైన 1 కేజీ ఎండిఎంఎ, 4 మొబైల్స్ వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ, ముంబై నుంచి డ్రగ్‌ను డంప్ చేస్తున్నట్లు.. నైజీరియన్స్ జెర్రీ, జిమ్మీ అనే వ్యక్తుల నుంచి డ్రగ్‌ను నిందితులు కొనుగోలు చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. 10 రోజుల క్రితమే డ్రగ్ తరలింపు.. న్యూఇయర్ సెలబ్రేషన్స్ కోసమే భారీగా డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు సమాచారం. డ్రగ్స్ తరలిస్తున్న మహ్మద్ సలీం, ముఖేష్ దూబేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా.. మరో ముగ్గురు డ్రగ్ విక్రేతల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. డ్రగ్స్ రాకెట్ వివరాలను నార్కోటిక్స్ ఎస్పీ చైతన్య, సంగారెడ్డి ఎస్పీ రూపేష్ మీడియాకు వెల్లడించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేత



**చండూర్ డిసెంబర్ 21 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలం పులిపలుపుల గ్రామపంచాయతీ పరిధిలో మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో పులిపలుపుల గ్రామం పంచాయతీ పరిధిలోని అనంతుల జ్యోతి 26000, ఖమ్మంపాటి సురేష్ 12000,మునీర్ భాష 24000,ఖమ్మంపాటి రాజు17500, వి.రాములు 5500, రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎమ్ ఆర్ ఎఫ్)నుండి మంజూరయ్యాయి. అదేవిధంగా మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ నాయకులు, ధోటి నారాయణ తో పాటు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ముత్తార్ భాష, బొడ్డు పెల్లి నగేష్, జనగాం లింగస్వామి, బొలుగురు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎలక్షన్స్ పై అవగాహన సదస్సు





**చండూర్ డిసెంబర్ 21 (శాసనసభ న్యూస్):** గట్టుపాల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం రోజు మాదిరి ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది.ఈ ఎలక్షన్స్ కార్యక్రమంలో అందరు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఎన్నికల యొక్క ప్రత్యక్ష అనుభూతిని ఈ ఎలక్షన్స్ ద్వారా విద్యార్థులకు అందించడం జరిగింది. భావి భారత పౌరులుగా ఎన్నికల విధానం, ప్రత్యక్ష ఎన్నికలలోఎలా పాల్గొనాలి అనే విషయం విద్యార్థులకి అవగాహన కలిగించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకి పాఠశాలలో వివిధ



బాధ్యతలను అప్పగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె. అమృత దేవి, ఉపాధ్యాయ బృందం,విద్యార్ధిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన..



**శాసనసభ / హైదరాబాద్ :** అసెంబ్లీ సమావేశాలు 7వరోజు ప్రారంభమయ్యాయి. ఉదయం శాసనసభ ప్రారంభం కాగా స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు.రైతు భరోసా ప్రక్రియపై సభ్యులు సలహాలు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలను సంక్రాంతి పండుగ నాటికి ఖరారు చేసి అనంతరం రైతు భరోసా చెల్లింపులు జరుపుతామని మంత్రి ప్రకటించారు. ఈ చర్చలో భాగంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017-18లో రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి సీజన్‌కు ఎకరాకు రూ. 4వేలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని, 2018-19లో ఈ మొత్తాన్ని రూ. 5వేలకు పెంచామన్నారు.ఈ పథకంలో పేర్కొన్నట్లు భూమిని సాగుచేసే రైతులకు మాత్రమే ఇవ్వాలని, అయితే ఈ పథకం అమలులో చాలా తేడా ఉందన్నారు. దీనిని సక్రమంగా అమలు చేసేందుకు వివిధ నిధులను నిర్ణయించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. పలువురు నిపుణులు, రైతుల సలహాలు, సూచనలు తీసుకుని ఈ కమిటీ విధివిధానాలను సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం జనవరిలో అమలు చేయాలని భావించిన ఈ పథకానికి సంబంధించి సభలోని సభ్యుల అభిప్రాయాలను కూడా సేకరించి.. వీటన్నింటిని క్రోడీకరించి తుది విధివిధానాలు ఖరారు చేసి ప్రభుత్వం సిద్ధమైంది. రైతు బీమాను సంక్రాంతి నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# నాటు సారాయి స్థావరాలపై దాడులు



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 21 :** చింతపల్లి మండలంలో అక్రమంగా నాటు సారాయి తయారీ చేసి విక్రయిస్తున్న స్థావరాలపై నాంపల్లి ఎక్సైజ్ శాఖ (అబ్కారీ) శనివారం నాడు దాడులు నిర్వహించింది. ఎక్సైజ్ శాఖ సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం నాడు మండలంలోని బొటిమీది తండా, పాలెం తండా, ఎర్రమట్టి తండాలలో సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించి 80 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు.ఈ దాడులలో నాంపల్లి ఎక్సైజ్ శాఖ సిబ్బంది నాగరాజు,అశోక్ కుమార్,నాగేశ్వరరావు, నల్ల గొండ జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి,సిబ్బంది పాల్గొని కేసులు నమోదు చేశారు.

# అంబేద్కర్ ను అవమానపరిచిన

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**చండూర్ డిసెంబర్ 21 (శాసనసభ న్యూస్) :** అంబేద్కర్ పైన పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రత్న శ్రీకాంత్ మండల కార్యదర్శి గుడ్డేటి సుజిత్ డిమాండ్ చేశారు.డివైఎఫ్ఐ పంతంగి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలు జీవించడానికి కావలసిన వంటి స్వేచ్ఛ,మానవత్వం,సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు.మూడవసారి అధికారం లోకి వచ్చిన బిజెపి వచ్చినప్పటి నుంచి పదేపదే రాజ్యాంగం మీద, అంబేద్కర్ మీద దేశవ్యాప్తంగా విషం చిమ్మే కార్యక్రమాలు చేస్తుందని విమర్శించారు. దీనిని ఉపసంహరించుకోకపోతే దేశ ప్రజల నిరసనలు బిజెపి నాయకులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 10 ఏండ్లుగా అంబేద్కర్ ప్రచురణాలను ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది అంబేద్కర్ మీద




వాళ్లకున్న అక్కసుకి నిదర్శనమని అన్నారు. అమిత్ షా చేసిన వాక్యాలను పార్లమెంటు సాక్షిగా ఉపసంహరించుకోవాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు చీరిక సంజీవ రెడ్డి, రోడ్డ యాదయ్య, నేరడి మహేష్, సిద్ధగోని శ్రీకాంత్,డివైఎఫ్ఐ గ్రామ శాఖ కార్యదర్శి సుక్క శ్రీకాంత్,అధ్యక్షులు రోడ్డ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు బోయ సాయికిరణ్,బర్రె శశిధర్, బోయ నగేష్, సుక్క రాహుల్, నారగోని దయానంద్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# సీఎం అబద్ధాల్లో గిన్నిస్ బుక్ రికార్డులోకి ఎక్కుతారు..



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగాయి. 7 రోజుల పాటు సాగిన సమావేశాలు.. నిరవధిక వాయిదా పడ్డాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ఎల్పీ ఆఫీసులో హరీష్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈరోజు సీఎం తీరు గజ్జెల లాగు వేసుకొని కొరడాతో తనని తానే కొట్టుకున్నట్లు ఉందని విమర్శించారు. సీఎం కాబట్టి మైక్ దొరికింది అని మాట్లాడారు.. తమకు మాత్రం మైక్ ఇవ్వనివ్వలేదని అన్నారు. సీఎం అబద్ధాల్లో గిన్నిస్ బుక్ రికార్డ్‌లోకి ఎక్కుతారని ఎద్దేవా చేశారు. సీఎం మాట్లాడిన రెండు గంటల ప్రసంగంలో అన్ని అబద్ధాలేనని అన్నారు.ఫార్మా సిటీలో విలువైన భూములు సేకరించి.. అగ్గువకు కంపెనీలకు ఇచ్చామన్నారు.. ఒక్క కంపెనీకి కూడా ఇవ్వలేదు.. ఇంకా తక్కువకు ఇవ్వడం ఎలా ఉంటుందని హరీష్ రావు అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని సవాలు విసిరాను.. రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమాపై క్లారిటీ ఇవ్వలేదని హరీష్ తెలిపారు. మరోవైపు.. ఎస్ఎల్బీసీని బీఆర్ఎస్ ఒక్క కిలోమీటర్ కూడా తవ్వలేదని అన్నారు.. తాము 11 కిలోమీటర్లకు పైగా తవ్వామని హరీష్ రావు చెప్పారు. అసెంబ్లీలో అల్లు అర్జున్ వ్యవహారంపై సీఎం మాట్లాడారు.. తమకు మైక్ ఇవ్వమంటే ఇవ్వలేదని అన్నారు. అయినా తొక్కిసలాటలో ఆ మహిళ చనిపోవడం దురదృష్టకరం అని హరీష్ రావు తెలిపారు. మీ సొంత గ్రామంలో మాజీ సర్పంచ్ మీ తమ్ముడు పేరు రాసి చనిపోయారు.. మీ తమ్ముడుని ఎందుకు అరెస్ట్ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వాంకిడిలో విద్యార్థిని శైలజ చనిపోతే ఎందుకు పరామర్శించలేదని అన్నారు.అసెంబ్లీని గాంధీ భవన్‌లాగా మార్చారని హరీష్ రావు అన్నారు. పది సంవత్సరాలు గాంధీ భవన్‌లో చెప్పిన విషయాలే ఇక్కడ చెబుతున్నారని ఆరోపించారు. మరోవైపు.. ఫార్ములా ఈ రేస్ మీద చర్చించాలి అని అడిగాము.. కానీ చర్చించలేదన్నారు. మొదటి రోజు అసెంబ్లీ పెట్టి ఆరు రోజులు సెలవులు ఇచ్చారు.. సోనియాగాంధీ బర్త్ డే అని డిసెంబర్ 9న అసెంబ్లీ పెట్టారన్నారు. ఆమె పుట్టిన సంవత్సరం 1947 నెంబర్‌తో జీవో ఇచ్చారు.. ఇలా బర్త్ డేల కోసం అసెంబ్లీని పెడుతున్నారని హరీష్ రావు దుయ్యబట్టారు.

## తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా..




**శాసనసభ / హైదరాబాద్ :** హాట్ హాట్‌గా కొనసాగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఈనెల 9న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 16వ తేదీకి వాయిదా వేశారు. మళ్లీ రెండవ రోజు (సోమవారం) ప్రారంభమైన అసెంబ్లీ..ఈరోజుతో 7 రోజులు సమావేశాలు వాడీవేడిగా సాగాయి. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా పలు కీలక చర్చలపై చర్చ జరిగింది. అంతేకాకుండా పలు బిల్లులకు ఆమోదం లభించింది. ఏడు రోజులు అసెంబ్లీ సమావేశాలు కొనసాగగా.. పని గంటలు 37 గంటల 44 నిమిషాలు నడిచాయి. సభలో 39 ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య సభ రసవత్తరంగా సాగింది. అనంతరం సభ నిరవధిక వాయిదా పడింది.ఈ సమావేశాల్లో సభ మొత్తం 8 బిల్లులకు ఆమోదం తెలిపింది. చివరి రోజు రైతుభరోసాపై స్వల్ప వ్యవధి చర్చ జరిగింది. అనంతరం నిరవధిక వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. చివరి రోజు రైతు భరోసా, రైతు రుణమాఫీ, 24 గంటల కరెంటుపై ప్రతిపక్షం, ప్రభుత్వం మధ్య వాడీవేడీ చర్చ జరిగింది. చివరలో అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

## పుష్ప-2 సినిమాతో ఆఖరు.అవన్నీ ఆపేస్తున్నాం

సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలైన బాలుడు శ్రీతేజ్ ను తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సాయంత్రం పరామర్శించారు. అనంతరం ఆయన ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడారు. పుష్ప-2 ప్రీమియర్ షో చూసేందుకు రేవతి అనే మహిళ తన భర్త, కుమారుడితో శ్రీతేజ్ థియేటర్ వద్దకు వచ్చారని, అదే సమయంలో అల్లు అర్జున్ రావడంతో ఆయనను చూసేందుకు జనం ఎగబడ్డారని కోమటిరెడ్డి వెల్లడించారు.ఈ తొక్కిసలాటలో రేవతి,అమె కుమారుడు కిందపడిపోయారని... రేవతి మృతి చెందగా, శ్రీతేజ్ బాగా దెబ్బలు తగిలాయని వివరించారు. ఇంత జరిగినా హీరో గానీ, నిర్మాత గానీ ఏమీ పట్టించుకోకుండా వెళ్లి థియేటర్ బాల్కనీలో కూర్చుని సినిమా చూశారని కోమటిరెడ్డి ఆరోపించారు.థియేటర్ బయట పరిస్థితి ఏమీ బాగా లేదు సార్... మీరు వెళ్లిపోండి అని ఏసీపీ చెప్పినా వినిపించుకోకపోవడంతో, డీసీపీ వెళ్లి గట్టిగా మందలింపు ధోరణితో చెప్పాల్సి వచ్చిందని అన్నారు. అయినప్పటికీ, సినిమా అయిపోయే దాకా చూసి, మళ్లీ వాహనం రూఫ్ టాప్ నుంచి చెయ్యి ఊపుకుంటూ వెళ్లారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు."అక్కడ రేవతి, ఆమె బిడ్డ పరిస్థితి గురించి సినిమా వాళ్లు ఎవరూ పట్టించుకోలేదు. సినిమా చూడ్డానికి వచ్చిన వాళ్లు స్పందించడంతో, ఆమెను, ఆమె కొడుకును ఆసుపత్రికి తరలించారు. రేవతి చనిపోయింది. ఆమె కొడుకు చికిత్స పొందుతున్నాడు. ఇవాళ ఆ బిడ్డను చూసేందుకు ఆసుపత్రికి వచ్చాను. డాక్టర్లతోనూ, ఆసుపత్రి యాజమాన్యంతోనూ మాట్లాడాను. వెంటిలేటర్ తీసేసి, గొంతు వద్ద రంధ్రం చేసి శ్వాస అందిస్తున్నారు. పైపుల ద్వారా ఆహారం అందిస్తున్నారు... అబ్బాయి చాలా బలహీనంగా ఉన్నాడు. మృతి చెందిన రేవతికి ఆత్మశాంతి కలగాలని,దేశ స్వాతంత్ర్యానికి సంబంధించిందా? లేక, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిందా? లేకపోతే, డ్రగ్స్ మీద, ఇతర సమస్యల మీద ప్రజలకు సందేశం ఇచ్చే సినిమానా? అనే విషయాలు ఆలోచించి, అది కూడా నామమాత్రంగానే టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతిస్తాం. బెనిఫిట్ షోలకు అనుమతించే ప్రశ్నే లేదు. ఇలాంటివన్నీ పుష్ప-2తోనే ఆపేస్తున్నాం. పుష్ప-2 చిత్రం బాగుంటే అందరూ చూడండి... నేను కూడా చూశాను. ఇకపై దేవుళ్ల సినిమాలు, చరిత్రకు సంబంధించిన సినిమాలు, రాజుల సినిమాలు, తెలంగాణ ఉద్యమ సినిమాలు తప్ప ఇతర తెలుగు సినిమాలు చూడదలచుకోలేదు. ఎందుకంటే... మూడున్నర గంటలు ఉండే సినిమా చూసే బదులు చాలా పనులు చేసుకోవచ్చు. తర్వాత మన యువకులు కూడా చెడిపోతారు" అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

# హైడ్రాకు అండగా న్యాయ నిపుణులు..

## న్యాయ సలహాలు అందిస్తామని వెల్లడి




**శాసనసభ / హైదరాబాద్ :** చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ భూములను కాపాడడంలో తలెత్తుతున్న ఇబ్బందులు, న్యాయపరమైన అంశాలలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై న్యాయ నిపుణులతో హైడ్రా కార్యాలయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చెరువుల పరిరక్షణ, పునరుజ్జీవానికి కృషి చేస్తున్న హైడ్రాకు న్యాయ సలహాలు అందించడానికి ఎళ్లప్పుడూ అందుబాటులో ఉంటామని న్యాయ నిపుణులు తెలిపారు.మరోవైపు.. ప్రభుత్వ స్థలాలతో పాటు రహదారులు, పార్కులు కబ్జా కాకుండా కాపాడుతున్న హైడ్రాను న్యాయ నిపుణులు అభినందించారు. చెరువులను పునరుద్ధరించడం, వరద కాలువలను సజీవంగా ఉంచడంతోనే నగరానికి వరద ముప్పు తప్పుతుందని నిపుణులు సూచనలు ఇచ్చారు. గొలుసుకట్టు చెరువులు లింకు తెగిపోవడంతో 2 సెంటీ మీటర్లు దాటి వర్షం పడితే నగర రహదారులు, లోతట్టు ప్రాంతాలు నీట మునుగుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ భూముల సంరక్షణకు సంబంధించి చట్టాలున్నప్పటికీ వాటిని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉందని సభ్యులు తెలిపారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని హైడ్రా తీసుకువచ్చి.. భవిష్యత్ తరాలకు పర్యావరణంతో కూడిన మెరుగైన జీవనాన్ని అందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. చెరువు శిఖం భూముల విషయంలో ప్రైవేటు పట్టాలున్న వారు వ్యవసాయం మాత్రమే చేసుకోవాల్సి ఉంది.. మరే ఇతర హక్కులు ఉండవని స్పష్టం చేశారు. చెరువుల మధ్య నుంచి పలు చోట్ల రహదారులు నిర్మించారని.. అయితే ఇరువైపులా నీటికి అడ్డు లేకుండా పై వంతెనలు కడితే బాగుంటుందని సభ్యులు సూచించారు.చెరువుల బఫర్ జోన్లలో మట్టితో నింపేసి.. వారి స్థలం ముంపు ప్రాంతంలో లేదని చూపించే ప్రయత్నాలను ఎన్ఆర్ఎస్ఏ, సర్వే ఆఫ్ ఇండియా, గ్రామీణ మ్యాప్‌ల ద్వారా నివారించవచ్చు అని తెలిపారు. చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అనుమతి లేని లే ఔట్లలోని ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం లేని వ్యవస్థ రావాలని సూచించారు. అలాగే మాస్టర్ ప్లాన్‌లో ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు దుర్వినియోగం అయితే నేరుగా చర్యలు తీసుకోవచ్చునన్నారు. హెచ్ఎండీఏ పరిధిలోకి గ్రామాలు చేరినప్పుడు గ్రామపంచాయతీ లే ఔట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లవని స్పష్టం చేశారు. లే ఔట్లలో 30 శాతం భూమిని ప్రజావసరాల కోసం కేటాయించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. భూ వినియోగానికి సంబంధించిన సవరణలు ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయన్నారు. అనుమతి పొందిన లే ఔట్‌ను అతిక్రమించి నిర్మాణాలు చేపడితే చట్టం ప్రకారం కూల్చివేయవచ్చని వర్క్‌షాప్ నొక్కి చెప్పింది. ఈ సదస్సులో హైకోర్టు సీనియర్ న్యాయవాది రేసు మహేందర్ రెడ్డితో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు, వివిధ శాఖలకు చెందిన నిపుణులు పాల్గొన్నారు.

## శ్రీ తేజ్‌ని పరామర్శించిన మంత్రి.. రూ.25 లక్షల చెక్ అందజేత



**శాసనసభ / హైదరాబాద్ :** ఇక నుంచి బెనిఫిట్ షోలకు అనుమతులిచ్చేది లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సంధ్య థియేటర్ లో పుష్ప 2 బెనిఫిట్ షోకు అనుమతి లేకుండా..హీరో వెళ్లడం కరెక్ట్ కాదన్నారు. ఆరోజు జరిగిన దుర్ఘటనపై అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. మృతురాలు రేవతి కుటుంబానికి తమ ఫౌండేషన్ నుంచి రూ. 25 లక్షలు ఇస్తామన్నారు. శ్రీతేజ ఆస్పత్రి ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.మరోవైపు.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి కిమ్స్ ఆస్పత్రికి వెళ్లవల్సిందిగా ఆదేశించారు. ఈ క్రమంలో.. ఆయన కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో శ్రీ తేజ తీవ్రంగా గాయపడ్డాడు. అతను ఆరోజు నుంచి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం పిల్లాడి బ్రెయిన్ పని చేయడం లేదని డాక్టర్లు చెబుతున్నారు. ఈ క్రమంలో.. కిమ్స్ ఆస్పత్రికి చేరుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. శ్రీతేజను పరామర్శించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కిమ్స్ ఆసుపత్రిలో శ్రీ తేజ ఆరోగ్యం పై మంత్రి ఆరా తీశారు. అనంతరం.. శ్రీ తేజ తండ్రికి రూ.25 లక్షల చెక్ ను మంత్రి అందించారు. ఈ క్రమంలో.. శ్రీతేజ కుటుంబానికి అన్ని రకాల సహాయం అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు.ఇదిలా ఉంటే.. శ్రీతేజ్ హెల్త్ బులెటిన్‌ను కిమ్స్ వైద్యులు విడుదల చేశారు.శ్రీతేజ్ క్రమంగా కోలుకుంటున్నాడని.. వెంటిలేటర్ సాయం లేకుండా ఆక్సిజన్ తీసుకుంటు న్నాడని వెల్లడించారు.అంత్షేగాక.కూడా సక్రమంగా తీసుకుంటున్నాడని తెలిపారు. శ్రీ తేజ్‌కు న్యూరాలజీ కండీషన్ స్థిరంగా ఉందని వైద్యులు చెప్పారు.

## కువైట్‌ను చూస్తుంటే.. 'మినీ ఇండియా'లా ఉంది: ప్రధాని మోదీ

ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమన్నారు."కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి.కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడంలో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు" అని మోదీ అన్నారు.భారత్‌కు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

## అదొక యాక్సిడెంట్... నేను మాట్లాడుతున్నది ఏ వ్యక్తిని ఉద్దేశించి కాదు

పోలీసులు కానీ, బౌన్సర్లు కానీ... సార్ మీరు ఒక్కసారి వాళ్లకు చేయి ఊపండి సార్ వెళ్లిపోతారు అని చెబుతుంటారు. దాంతో మేం కారులోంచి బయటికి వచ్చి చేయి ఊపుతుంటాం... నేనే కాదు, ఏ నేత అయినా, ఏ సెలబ్రిటీ అయినా ఇలాగే చేస్తారు. నా కోసం వేలమంది వచ్చినప్పుడు నేను కార్లోనే కూర్చుండిపోతే అహంకారి అనుకుంటారు. అందుకే, కారులోంచి బయటికి వచ్చి వారికి అభివాదం చేశాను. అక్కడ్నించి థియేటర్ లోపలికి వెళ్లాను.థియేటర్ లోపల నాతో ఏ పోలీసు మాట్లాడలేదు, నాకు ఏ విషయం చెప్పలేదు. మేనేజ్ మెంట్ తరఫున వచ్చి నాకు చెప్పిందేమిటంటే... సర్... బయట అతి భారీగా జనం ఉన్నారు... పోలీసులు వారిని కంట్రోల్ చేయడం కష్టమవుతుంది సర్... మీరు వెళ్లిపోండి అని చెప్పారు. దాంతో నేను థియేటర్ నుంచి వెళ్లిపోయాను. సినిమా ప్రారంభమైన కొద్దిసేపటికే బయటికొచ్చేసి... అక్కడ్నించి వెళ్లిపోయాను. తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది, ఆమె బిడ్డను ఆసుపత్రిలో చేర్చారు అనే విషయాలు నాకు తర్వాతి రోజు తెలిశాయి. దాంతో నేను షాక్ అయ్యాను. ఆ రోజున థియేటర్ లో నా పిల్లలు కూడా నా పక్కనే కూర్చుని సినిమా చూస్తున్నారు. తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందింది అని తెలిస్తే పిల్లలను వదిలేసి నేను ఒక్కడ్నే వెళ్లిపోతానా? జనం ఎక్కువగా ఉన్నారన్న సమాచారంతోనే అక్కడ్నించి వెళ్లిపోయాను.చిరంజీవి అభిమానులు, పవన్ కల్యాణ్ గారి అభిమానులు చావుబతుకుల్లో ఉన్నారని తెలిస్తే నేను వెళ్లి వారికి సహాయం చేస్తుంటాను. ఓసారి విజయవాడ వెళ్లాను, ఓసారి వైజాగ్ వెళ్లాను... అలాంటిది నా సొంత అభిమానులకు ఇలా జరిగితే కలవకుండా ఎలా ఉండగలను? కానీ న్యాయపరంగా అది కుదరదు కాబట్టి ఆగిపోవాల్సి వచ్చింది.ఇంత బాధాకరమైన ఘటన జరిగినప్పుడు మనం ఏం చేద్దాం అని సుకుమార్ తో కూడా చర్చించాను. నేను, నువ్వు, మైత్రీ మూవీస్ సంస్థ ఒక పెద్ద మొత్తం ఆ అబ్బాయి పేర ఫిక్స్ డ్ చేద్దామా అని మాట్లాడుకున్నాం. ఆ అబ్బాయికి ఫిజియోథెరపిస్ట్ ను కూడా ఏర్పాటు చేద్దామనుకున్నాం. ఆ అబ్బాయి వయసంత పిల్లవాడు నాక్కూడా ఉన్నాడు. ఓ తండ్రిగా ఆ బాధ ఏంటో నాకు తెలుసు. ఏదేమైనా ఆ రోజు జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం" అని అల్లు అర్జున్ తన మనోభావాలను మీడియా ఎదుట పంచుకున్నారు.

( మొదటి పేజీ తరువాయి )

## బాలుడు శ్రీతేజ్ హెల్త్ బులెటిన్ విడుదల చేసిన కిమ్స్ ఆసుపత్రి

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన 9 ఏళ్ల బాలుడు శ్రీతేజ్ హైదరాబాదులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కాగా, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై కిమ్స్ ఆసుపత్రి తాజాగా హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ప్రస్తుతం శ్రీతేజ్ ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించింది.శ్రీతేజ్ కు వెంటిలేటర్ తొలగించామని, వెంటిలేటర్ లేకుండానే శ్రీతేజ్ శ్వాస తీసుకోగలుగుతున్నాడని వివరించింది. శ్రీతేజ్ కు అప్పుడప్పుడు జ్వరం వస్తోందని, అయితే నిన్నటి కంటే ఇవాళ శ్రీతేజ్ ఆరోగ్యం మెరుగైందని కిమ్స్ ఆసుపత్రి పేర్కొంది.డిసెంబరు 4వ తేదీ రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ లో పుష్ప-2 ప్రీమియర్ షో ప్రదర్శించారు. ఈ షోకి హీరో అల్లు అర్జున్ కూడా విచ్చేశారు.ఈ క్రమంలో, భారీ తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు శ్రీతేజ్ కు తీవ్ర గాయాలయ్యాయి. బాలుడికి బ్రెయిన్ డ్యామేజి జరిగినట్టు సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల వెల్లడించారు.

## అప్పు మీద చర్చించడానికి ఇప్పటికీ నేను రెడీ

"కాంగ్రెస్ మంత్రులు ఒక్కరూ సరైన మాట మాట్లాడరు...జూపల్లి రూ.8 లక్షల కోట్లు అంటాడు, ముఖ్యమంత్రేమో రూ.6 లక్షల కోట్లు అంటాడు...ఉప ముఖ్యమంత్రి,ఆర్థికమంత్రేమో ఒకరోజు రూ.7.11 లక్షల కోట్లు అంటారు, మరుసటిరోజు అసెంబ్లీకి వచ్చి రూ.6.70 లక్షల కోట్లు అంటారు...అసలు కథ ఏంటంటే...ఆ అప్పు రూ.4.17 లక్షల కోట్లు మాత్రమే.ఇదే మాట నిన్న నేను అసెంబ్లీలో కూడా చెప్పాను. అప్పు ఉన్నది రూ.4.17 లక్షల కోట్లే... ఇది తప్పు అయితే, ఎలా తప్పో చెప్పండి అని నిలదీస్తే... డిప్యూటీ సీఎం నోరు విప్పకుండా తలదించుకుని సభ నుంచి వెళ్లిపోయారు. ఇప్పుడు కూడా అప్పు మీద చర్చించడానికి నేను రెడీ" అంటూ కాంగ్రెస్ సర్కారుకు సవాల్ విసిరారు.

## రైతు భరోసాకు షరతులు పెడతామని ఎన్నికల ముందు ఎందుకు చెప్పలేదు: కేటీఆర్

ఐటీ చెల్లించే వారందరికీ రైతు భరోసా ఉండదని ఇప్పుడు చెబుతున్నారు. ఇప్పటికే వానాకాలం రైతు బంధు ఎగవేశారు. రేవంత్‌రెడ్డి చెప్పిన మాటల్లో చిత్తశుద్ధి లేదు. సీఎం వందశాతం రుణమాఫీ అయ్యింది అంటున్నారు.. వారి ఎమ్మెల్యేలు మాత్రం 70..80 శాతం రుణమాఫీ అయ్యిందంటున్నారు. రుణమాఫీపై కొండారెడ్డిపల్లిలో అయినా.. కొడంగల్‌లో అయినా చర్చ చేద్దామా? రాష్ట్రంలో సాగు చేయని భూముల వివరాలు ఇవ్వండని మేము అడిగితే ప్రభుత్వం ఇవ్వడం లేదు. రైతు బంధు ప్రారంభమైన తర్వాత రైతు ఆత్మహత్యలు తగ్గాయి. రైతు భరోసా మీద వేసిన కమిటీలు అన్నీ కాలయాపన కోసమే" అని కేటీఆర్ విమర్శించారు.

## తొక్కిసలాట జరిగిందని చెబితే, మన సినిమా హిట్టయినట్టే అన్నాడట...

బయట తొక్కిసలాట జరిగిందని పోలీసు అధికారులు వచ్చి ఆ హీరోకు చెప్పారు. ఒక మహిళ మృతి చెందిందని, ఒక బాలుడు కిందపడిపోయాడని వారు ఆ హీరోకు వివరించారు. దాంతో ఆ హీరో ఆనందంగా...ఇక మన సినిమా హిట్టయినట్టే అన్నాడట.ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది, ఆ పిల్లవాడు తీవ్ర గాయాల పాలయ్యాడు... అయినా గానీ ఆ హీరో థియేటర్లో కూర్చుని సినిమా చూస్తూనే ఉన్నాడు. థియేటర్ బయటికి వచ్చి కూడా వాహనం పైనుంచి చేయి ఊపుతూ వెళ్లాడంటే ఏమనాలి? ఇది మానవీయ వైఖరేనా?నేను కూడా బహిరంగ సభలకు హాజరవుతుంటాను...ఆ సభలకు వేలాదిగా ప్రజలు వస్తుంటారు... కానీ ఎక్కడా తొక్కిసలాట జరగకుండా జాగ్రత్త పడతాను. నా చుట్టూ ఉన్న సెక్యూరిటీ వాళ్లు ప్రజలను నెట్టివేయకుండా చూసుకుంటాను" అని అక్బరుద్దీన్ వివరించారు.

## ఏటీఎఫ్‌పై కుదరని సయోధ్య..

బ్యాంకు జరిమానాలపై నో జీఎస్టీ ఈ మేరకు సమావేశం వివరాలను ఆమె మీడియాకు వెల్లడించారు. జీవిత బీమా, ఆరోగ్య బీమాపై జీఎస్టీ మినహాయింపు అంశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై ఐఆర్‌డీఏఐ సహా మరికొన్ని ఇన్‌పుట్స్ రావాల్సి ఉందని పేర్కొన్నారు.

కౌన్సిల్ నిర్ణయాలు ఇవే..

ఫోర్టిఫైడ్ బియ్యం గింజలపై జీఎస్టీ 5 శాతానికి తగ్గింపు

జన్యు చికిత్సలకు జీఎస్టీ మినహాయింపు

రుణ గ్రహీతలపై బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు వేసే జరిమానాలపై జీఎస్టీ తొలగింపు

రూ.2 వేల్లోపు చెల్లింపులు చేసే పేమెంట్ అగ్రిగేటర్లకు జీఎస్టీ నుంచి మినహాయిపు. పేమెంట్ గేట్‌వేలకు, ఫిన్‌టెక్ సంస్థలకు వర్తించదు

పరిహార సెస్సుకు సంబందించి ఏర్పాటైన మంత్రుల బృందానికి నివేదిక సమర్పించేందుకు మరింత గడువు

రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించి నివేదిక పూర్తి కాకపోవడంతో ప్యానెల్‌కు మరింత గడువు

ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు అయిన స్విగ్గీ, జొమాటోపై పన్ను రేట్లపై నిర్ణయం వాయిదా

## ఆరు గ్యారంటీలు అమలుచేయకపోవడానికి కారణం వీళ్లే.. సీఎం కీలక వ్యాఖ్యలు

మీరెంత.. మీ స్థాయి ఎంత.. నా నిబద్ధతను మీరా ప్రశ్నించేదని తీవ్ర స్థాయిలో సీఎం మండిపడ్డారు. పేపర్ దిద్దలేని మీరు.. టీఎస్పీఎస్సీ పరీక్ష పెట్టలేని మీరు.. నన్నా అడిగేదని దుయ్యబట్టారు. కేసీఆర్ దొంగ లెక్కలు చూపించలేదు.. ఈటల కూడా దొంగ లెక్కలు చూపలేదు.. కానీ కేసీఆర్ తరవాత వచ్చిన హరీష్ దొంగ లెక్కలు రాశాడని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పెద్దమనిషి పని ఎట్లా ఉందంటే.. ప్రశ్నపత్రం నువ్వే రెడీ చేసి.. నువ్వే సమాధానం చెప్పి.. నువ్వే ఎక్కువ మార్కులు వేసుకుని ఇదే నా ఘనత అంటున్నాడని విమర్శించారు. అప్పులు ఎక్కడ ఉన్నాయో.. తప్పులు ఎక్కడ ఉన్నాయో చూడనివ్వండని అన్నారు. తమ చేతులు విరగొట్టాలి అని చూస్తున్నారని బీఆర్ఎస్ పై సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కొడంగల్ ప్రజలకు తాను ఎంత చేసినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రజలు ఇచ్చిన దీవనతో సీఎం అయ్యానని తెలిపారు. కోట్ల రూపాయలతో లావాదేవీ పెట్టుకుని ఫార్మా పెట్టొచ్చు.. ఏమీ లేని తన ప్రాంతానికి మెడికల్ కాలేజీ పెడితే తప్పా అని అన్నారు. కాలేజీలు తీసుకున్నా తప్పే అంటారు.. కొడంగల్ 3 లక్షల ఎకరాల్లో 1300 ఎకరాలు తీసుకుని పరిశ్రమలు పెడదాం అనుకున్నానని అన్నారు. కొడంగల్ ప్రజలకు తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ కోట్లు ఖర్చు చేసి అధికారుల మీద దాడి చేయించారని మండిపడ్డారు. .

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918